

# శ్రీ సాయి నక్షత్ర మాలిక



రచన : పోనమల కోటేశ్వరరావు (భావకవి)

1. షిరిడీసదనా శ్రీసాయీ
సుందర వదనా శుభదాయీ
జగత్కారణా జయసాయీ
నీ స్మరణే ఎంతో హాయీ

2. శిరమున వస్త్రము చుట్టితివీ
చినిగిన కఫనీ తొడిగితివీ
పకీరువలె కనిపించితివీ
పరమాత్ముడవనిపించితివీ

3. చాందుపటేలుని పిలిచితివీ
అశ్వము జాడ తెలిపితివీ
మహల్సాభక్తికి మురిసితివీ
సాయని పిలిచితె పలికితివీ

4. గోధుమ పిండిని విసరితివీ
కలరా వ్యాధిని తరిమితివీ
తుపాను తాకిడి నాపితివీ
అపాయమును తప్పించితివీ

5. అయిదిళ్ళలో భిక్షడిగితివీ
పాపాలను పరిమార్చితివీ
బైజాసేవను మెచ్చితివీ
సాయుజ్యమునూ ఇచ్చితివీ

6. నీళ్ళను నూనెగ మార్చితివీ
దీపాలను వెలిగించితివీ
సూకరనైజం తెలిపితివీ
నిందలు వేయుట మాన్పితివీ

7. ఊదీ వైద్యము చేసితివీ
వ్యాధులనెన్నో బాపితివీ
సంకీర్తన చేయించితివీ
చిత్తశాంతి చేకూర్చితివీ

8. అల్లా నామము పలికితివీ
ఎల్లరి క్షేమము కోరితివీ
చందనోత్సవము చేసితివీ
మతద్వేషాలను మాపితివీ

9. కుష్ఠురోగినీ గాంచితివీ
ఆశ్రయమిచ్చీ సాకితివీ
మానవధర్మం నెరపితివీ
మహాత్మునిగ విలసిల్లితివీ

10. ధునిలో చేతిని పెట్టితివీ
కమ్మరిబిడ్డను కాచితివీ
శ్యామా మొర నాలించితివీ
పాము విషము తొలగించితివీ

11. జానెడు బల్లను ఎక్కితివీ
చిత్రముగా శయనించితివీ
బల్లి రాకనూ తెలిపితివీ
సర్వజ్ఞుడవనిపించితివీ

12. లెండీ వనమును పెంచితివీ
ఆహ్లాదమునూ పంచితివీ
కర్తవ్యము నెరిగించితివీ
సోమరితనమును తరిమితివీ

13. కుక్కను కొడితే నొచ్చితివీ
నీపై దెబ్బలు చూపితివీ
ప్రేమతత్వమును చాటితివీ
దయామయుడవనిపించితివీ

14. అందరిలోనూ ఒదిగితివీ
ఆకాశానికి ఎదిగితివీ
దుష్టజనాళిని మార్చితివీ
శిష్టకోటిలో చేర్చితివీ



15. మహల్సా ఒడిలో కొరిగితివీ
ప్రాణాలను విడనాడితివీ
మూడు దినములకు లేచితివీ
మృత్యుంజయుడనిపించితివీ

16. కాళ్ళకు గజ్జెలు కట్టితివీ
లయ బద్ధముగా ఆడితివీ
మధుర గళముతో పాడితివీ
మహదానందము కూర్చితివీ

17. అహంకారమును తెగడితివీ
నానావళినీ పొగడితివీ
మానవసేవా చేసితివీ
మహనీయుడవనిపించితివీ

18. దామూ భక్తికి మెచ్చితివీ
సంతానమునూ ఇచ్చితివీ
దాసగణుని కరుణించితివీ
గంగాయమునలు చూపితివీ

19. పరిప్రశ్నను వివరించితివీ
నానాహృది కదిలించితివీ
దీక్షితుని పరీక్షించితివీ
గురుభక్తిని ఇల చాటితివీ

20. చేతిని తెడ్డుగ త్రిప్పితివీ
కమ్మని వంటలు చేసితివీ
ఆర్తజనాళిని పిలిచితివీ
ఆకలి బాధను తీర్చితివీ

20. మతమును మార్చితె కసరితివీ
మతమే తంద్రని తెలిపితివీ
సకల భూతదయ చూపితివీ
సాయి మాతగా అలరితివీ

22. హేమాదును దీవించితివీ
నీదు చరిత వ్రాయించితివీ
పారాయణ చేయించితివీ
పరితాపము నెడబాపితివీ

23. లక్ష్మీబాయిని పిలిచితివీ
తొమ్మిది నాణెములిచ్చితివీ
నవవిధ భక్తిని తెలిపితివీ
ముక్తికి మార్గము చూపితివీ

24. బూటీ కలలో కొచ్చితివీ
ఆలయమును కట్టించితివీ
తాత్యా ప్రాణము నిలిపితివీ
మహాసమాధీ చెందితివీ

25. సమాధి నుండే పలికితివీ
హారతినిమ్మని అడిగితివీ
మురళీధరునిగ నిలిచితివీ
కరుణామృతమును చిలికితివీ

26. చెప్పినదేదో చేసితివీ
చేసినదేదో చెప్పితివీ
దాసకోటి మది దోచితివీ
దశదిశలా భాసిల్లితివీ

27. సకల దేవతలు నీవెనయా
సకల శుభములను కూర్చుమయా
సతతమునిను ధ్యానింతుమయా
సద్గురు మా హృదినిలువుమయా.

సాయీ నక్షత్రమాలికా
భవరోగాలకు మూలికా
పారాయణ కిది తేలికా
ఫలమిచ్చుటలో ఏలికా

సాయిరామ సాయిరామ రామరామ సాయిరామ
సాయికృష్ణ సాయికృష్ణ కృష్ణ కృష్ణ సాయి కృష్ణ



http://saisnaps.blogspot.com©

# సాయి అమృత హారతి

1. జయమంగళ హారతీ
శుభమంగళ హారతీ
సద్గురునాథా సాయి
సచ్చిదానందా సాయి
మంగళ హారతీ
జయ మంగళ హారతీ

2. సుందరవదనా సాయీ
మంగళ హారతీ
జయ మంగళ హారతీ
పంకజలోచన సాయి
సంకటమోచన సాయి
మంగళ హారతీ
జయ మంగళ హారతీ

3. పావన చరణా సాయీ
మంగళ హారతీ
జయ మంగళ హారతీ
భవ భయ హరణా సాయి
భక్తోద్ధరణా సాయి
మంగళ హారతీ
జయ మంగళ హారతీ

4. పరమ కృపాకర సాయీ
మంగళ హారతీ
జయ మంగళ హారతీ
సాధు స్వరూపా సాయి
జ్ఞాన ప్రదీపా సాయి
మంగళ హారతీ
జయ మంగళ హారతీ

5. శ్రీ అవధూతా సాయీ
మంగళ హారతీ
జయ మంగళ హారతీ
ద్వారకమాయీ సాయి
సౌఖ్యప్రదాయీ సాయి
జయ మంగళ హారతీ

6. సర్వమతార్యా సాయీ
మంగళ హారతీ
జయ మంగళ హారతీ
సద్ధర్మచారీ సాయి
సద్బ్రహ్మచారీ సాయి
మంగళ హారతీ
జయ మంగళ హారతీ

7. బ్రహ్మవిష్ణు శివసాయీ
మంగళ హారతీ
జయ మంగళ హారతీ
అయోని సంభవ సాయి
అనంత వైభవ సాయి
మంగళ హారతీ
జయ మంగళ హారతీ

8. సర్వశక్తిమయ సాయీ
మంగళ హారతీ
జయ మంగళ హారతీ
దయార్ద్రహృదయా సాయి
దాసకోటి ప్రియ సాయి
మంగళ హారతీ
జయ మంగళ హారతీ

సాయిరామ సాయిరామ ఓం... శ్రీ సాయిరామ సాయిరామ ఓం
సాయిరామ సాయిరామ సాయిరామ సాయిరామ
సాయిరామ సాయిరామ సాయిరామ సాయిరామ
సాయిరామ సాయిరామ ఓం... శ్రీ సాయిరామ సాయిరామ ఓం

(ఓం జైగదీశహరే)



# శ్రీ సాయి నక్షత్ర మాలికను



రాగం : కానడ తాళం : ఆది

ప॥ శ్రీసాయి నక్షత్రమాలికను .... సదా
చదివెడివారికి సకలశుభములు
సందేహమేలేదు సందేహమేలేదు ॥శ్రీ॥

చ. 1. సాయేస్వయముగ ఆశీర్వదించిన
సచ్చరితము ఈ నక్షత్రమాలిక
కోరినవారి కోర్కెలు తీర్చెడి
కల్పతరువు ఈ నక్షత్రమాలిక ॥శ్రీ॥

2. దీర్ఘవ్యాధులను పారద్రోలెడి
దివ్యౌషధమీ నక్షత్రమాలిక
పాపారణ్యమును, భస్మము చేసెడి
దావానల మీ నక్షత్రమాలిక ॥శ్రీ॥

3. సతతము దీనిని శ్రద్ధగ చదువండి
భావము గ్రహియించి భక్తితో పాడండి
చక్కని సాయికి హారతులివ్వండి
సకల సంపదలు సమకూరునండి ॥శ్రీ॥

శ్రీ సాయి నక్షత్రమాలిక భక్తులకానందడోలిక
శ్రీ సాయి నక్షత్రమాలిక భక్తులకానందడోలిక

**దానముల అన్నిటి కన్నా అన్నధానము శ్రేష్టమైనది.**

నిర్వాహణ :
**టి.వి.రమణారావు బృందం**
బహుకరణ :
**కొత్తింటి మల్లేశ్వరరావు & సన్స్**
డోర్.నెం.: 52-4-39, విజయనగర్ కాలనీ, గుణదల, విజయవాడ - 8
సెల్ : **93935 77752.**